ప్రతిపక్షం

www.prathipaksham.in

శనివారం 25.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 214 పేజీలు:12 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu



ఎట్టకేలకు సెమీస్ కు చేరుకున్న టీమిండియా 12



డిజైన్ లోపమే కారణమా!!

తరచుగా జరుగుతున్న ప్రమాదాలు

కర్నూలు ప్రమాదంలో 20 మంది మృతి

- మృతులలో ఆరుగురు తెలంగాణవారు
- మెదక్ కు చెందిన తల్లీ కూతురు సజీవ దహనం
- 'స్లీపర్' బస్సులలో ఇరుకుగా స్థలం
- దారి లేకనే పలువురి సజీవ దహనం
- సహాయ చర్యలకు కూడా తీవ్ర ఆటంకం
- ప్రమాద సమయంలో బస్సులో 40 మంది
- కిటికీల నుంచి బయటపడిన 12 మంది
- ఆస్పత్రులకు గాయపడినవారి తరలింపు
- నిద్ర మత్తులో బస్సును నడిపిన డ్రైవర్!
- తీవ్ర సంతాపం తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎంలు రేవంత్, చంద్రబాబు
- తెలంగాణ బాధిత కుటుంబాలకు 5 లక్షల పరిహారం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 24 : కర్నూలు జిల్లాలో చోటుచేసుకున్న బస్సు దుర్ఘటన అనేక కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగిల్చింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ట్రావెల్స్ బస్సులో శుక్రవారం తెల్లవారుజామున మంటలు చెలరేగి పలువురు సజీవ దహనమయ్యారు. సరిగ్గా పది రోజుల క్రితం రాజస్థాన్‌లోనూ ఇదేతరహా ప్రమాదం జరిగి 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. గత కొన్నేండ్లుగా స్లీపర్ బస్సులలో జరుగుతున్న ప్రమాద ఘటనలు ప్రయాణికులలో తీవ్ర భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. వీటి నిర్వహణకు

..:: మిగతా 2లో

తల్లీ కూతుళ్ళ సజీవ దహనం ..:: 2లో

అగ్నికి ఆహుతైన తల్లి, కుమారుడు ..:: 6లో

'పాలెం' ఘటన రిపీట్ ..:: 10లో

జూబ్లీహిల్స్‌లో నువ్వా? నేనా?

అధికార, విపక్ష పార్టీల మధ్య పోరు

గెలుపుకోసం నేతల విస్తృత ప్రచారం




- ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు
- సానుభూతి, సర్కారు వైఫల్యాలపై బీఆర్ఎస్ ఆశలు
- పార్టీ శ్రేణులకు కేటీఆర్, హరీశ్ దిశా నిర్దేశం
- అభివృద్ధి పేరు చెప్పి అధికార పార్టీ ప్రచారం
- త్వరలో నియోజకవర్గంలో సీఎం రోడ్ షోలు
- ఇంటింటికి తిరుగుతున్న మంత్రులు, ఎమ్మెల్యేలు
- అటు, దూకుడుగా వ్యవహరిస్తున్న బీజేపీ

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 24 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్ర వ్యాప్తంగా కాక రేపుతోంది. సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకుని, మరో మారు బలాన్ని నిరూపించుకునేందుకు బీఆర్ఎస్ వ్యూహాత్మంగా ముందుకుసాగుతోంది. ప్రభుత్వ వ్యతిరేకత పై గులాబీ పార్టీ గంపెడాశలు పెట్టుకుంది. గత ఎన్నికలలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే ఈ ఎన్నికలో బీఆర్ఎస్ గెలువాలంటూ ప్రచారం సాగిస్తున్నారు. కాంగ్రెస్‌గత రెండేండ్ల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తోంది. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం, ఆ పార్టీ నేతలు రాష్ట్రాన్ని ఏమేరకు దోచుకున్నారో ప్రస్తావిస్తోంది. నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి జరగాలంటే యువకుడు నవీన్ యాదవ్‌ను గెలిపించుకోవాలంటూ మంత్రులు, ఎమ్మెల్యేలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి సైతం రెండు పార్టీలనును విమర్శిస్తూ ముందుకు సాగుతున్నారు. గెలుపే లక్ష్యంగా మూడు

..:: మిగతా 2లో



'రక్షణ' కొనుగోళ్లకు ఆమోదం

భారత సైన్యం , నౌకాదళం, వైమానిక దళాల కోసం దాదాపు రూ.79 వేల కోట్ల విలువైన కీలక రక్షణ కొనుగోళ్లకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన రక్షణ కొనుగోలు మండలి ఆమోదం తెలిపింది.

11



బుల్లితెరపై మెరవనున్న బిలియనీర్

నిరుడు భారత్‌లో పర్యటించిన బిల్‌గేట్స్ చాయ్‌వాలాతో ఫొటోలు దిగి ఆశ్చర్యపర్చారు. ఇక బిల్‌గేట్స్‌కు మన ఐటీ నిపుణులు అంటే ఎక్కువ ఇష్టం. భారత్‌తో మంచి సంబంధాలు కొనసాగిస్తున్న బిల్‌గేట్స్ త్వరలో బుల్లితెరపై మెరవబోతున్నారు.

11

కదనరంగానికి సిద్ధమైన జాగృతి

- ఎవరికి బెదరని 'ధైర్యం' కవిత
- సామాజిక ఎజెండా లక్ష్యంగా ముందుకు
- బతుకమ్మ ఆడటమే కాదు బడిత పట్టి కొట్లాడటం వచ్చు
- నేటి నుంచే జాగృతి కవిత జనం బాట యాత్ర

చిటుకుల మైసారెడ్డి, ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 24: జాగృతి అధ్యక్షురాలు కవిత జనం మధ్యకు రానున్నారు. జన క్షేత్రంలోనే జాగృతికి జవసత్వాలు నింపనున్నారు. సామాజిక తెలంగాణ అజెండాగా ముందుకు వెళుతున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీ పేదలు, యువత, మహిళల కు రావలసి వాటా దక్కాలనే కవిత పోరాటం. దసరా కు జాగృతి జెండా ఎగిరేది. కానీ, ప్రజా క్షేత్రంలో వెళ్లి వారి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, ప్రజలు ఏమి కోరుకుంటుంది తెలుసుకుని, అందరితో చర్చించి జాగృతికి స్పష్టమైన రోడ్ మ్యాప్ వేసుకుని అసలు సిసలైన పోరాటం రణరంగంలోకి దిగాలని భావించారు. నాలుగు నెలల పాటు జాగృతి జనం బాట యాత్ర సాగనుంది. రాష్ట్రంలో వివిధ సమస్యలపై పోరాటం చేయనున్నారు. 33 జిల్లాలో కవిత యాత్ర ఉంటుంది. కేసీఆర్ ఫోటో లేకుండా జనం మధ్య వెళ్తుండటం కవిత ధైర్యాన్ని మెచ్చుకోవాల్సిందే. ఎప్పుడైతే పార్టీ నుంచే సస్పెండ్ చేశారో అప్పుడే బీ ఆర్ఎస్ పార్టీ బంధం తెగిపోయింది. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవి కి కూడా రాజీనామా చేయడం కవిత భవిష్యత్ రహదారి

..:: మిగతా 2లో

జాగృతి సంస్థ ద్వారా ఎన్నో ప్రగతిశీల మహిళ వికాసానికి కృషి చేసింది. కేసీఆర్ బిడ్డగా ఉద్యమ పోరాట పటిమ అలవర్చుకునీ మహిళ లోకంలో జాగృతి కవిత గా తనదైన ముద్ర వేసుకున్నారు. ఉద్యమంలో, పార్టీలో, ప్రభుత్వ కార్యక్రమాల్లో అత్యంత చురుకైన ఉక్కు మహిళగా గుర్తింపు పొందారు. కేసీఆర్ లాగే అద్భుతమైన వాక్ చాతుర్యం కలిగిన తెలంగాణ మహిళ నేత కవిత. రాష్ట్రంలో, దేశంలో కవిత ఒక ఫైర్ బ్రాండ్ గా నిలవబోతుంది.





సరిహద్దు ఆవల మళ్లీ సర్జికల్ స్ట్రైక్

ఈ మధ్య అమెరికా అండ చూసుకొని పాకిస్తాన్ రెచ్చిపోతోంది. పాకిస్తాన్ దేశంలో విస్తారమైన వనరులను అమెరికా కంపెనీలకు కట్టబెట్టడం ఇటీవల విజయవంతంగా పూర్తయింది.

11



అభయ్, ఆశన్న ప్రాణాలకు ముప్పు!

- క్షణ క్షణం భయం భయంగా గడపాలి
- అనుమానిస్తున్న పోలీస్ ఇంటెలిజెన్స్
- ఇద్దరికీ వై కేటగిరి భద్రతా ఏర్పాట్లు
- ఆగ్రహంగా మావోయిస్టు కేంద్ర కమిటీ
- సొంత ఊర్లకు రాలేకపోతున్న మాజీ నేతలు

ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్

అక్టోబర్ 24: నిన్న మొన్నటి వరకు మావోయిస్టు నాయకులను వెంటాడి, వేటాడి భయందోళనకు గురి చేసి చంపిన తుపాకులే నేడు అదే కొంత మంది మావోయిస్టులకు రక్షణగా మారడం వింత సన్నివేశమే. గతంలో ఈ లాంటి సన్నివేశం లేదు. లొంగిపోయిన సంఘటనలు ఉన్నా ఇంత పెద్ద మొత్తంలో ఆయుధాలతో ఇంత పెద్ద సంఖ్యలో లొంగిపోయిన దాఖలాలు లేదనే చెప్పవచ్చు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావుతో పాటు 60 మంది

..:: మిగతా 2లో

విజ్ఞాన వినియోగంతో ఉజ్వల భవిష్యత్తు

- నూతన పరిశోధనలకు 'కావేరి' ఆదర్శం కావాలి
- పరిశోధనా ఫలాలను రైతులకు చేరువ చేయాలి
- వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తేవాలి
- ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలి
- యువ శాస్త్రవేత్తలు అద్భుతాలు సృష్టించగలరు
- వర్సిటీ విద్యార్థులతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

ప్రతిపక్షం, గజ్వేల్, అక్టోబర్ 24

జాతీయ ప్రమాణాలతో కూడిన కావేరి విత్తన పరిశోధన కేంద్రం జాతీయస్థాయిలో ఆదర్శంగా నిలవాలని గవర్నర్

..:: మిగతా 2లో





రండి, కలిసి అద్భుతాలు ఆవిష్కరిద్దాం

- ఉమ్మడిగా పరిశోధనలు, సంయుక్త ప్రాజెక్టులు
- ప్రఖ్యాత 'మోనాష్' వర్సిటీ ప్రతినిధులకు ఆహ్వానం
- 'గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్' గా తెలంగాణ
- ఆస్ట్రేలియా పర్యటనలో మంత్రి శ్రీధర్ బాబు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 24 : అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్, గ్లోబల్ హెల్త్ ఇన్నోవేషన్, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, సస్టైనబుల్ ఇంజనీరింగ్, క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ తదితర రంగాలలో వినూత్న ఆవిష్కరణల కోసం తెలంగాణతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని మెల్‌బోర్న్‌లోని ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీ ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. ఇక్కడి ప్రముఖ విద్యా సంస్థలను భాగస్వామ్యం చేస్తూ జాయింట్ రీసెర్చ్ ప్రోగ్రామ్స్, ప్రాజెక్టులు,

..:: మిగతా 2లో

జాయింట్ కలెక్టర్ పోస్టు రద్దు



- ఫారెస్ట్ సెటిల్ మెంట్ ఆఫీసర్లుగా మార్పు
- అటవీ భూసర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్
- ఇవే కొత్త అధికారుల పరిధిలోకి వచ్చే విధులు
- ఇక వేగంగా, పారదర్శకంగా సమస్యల పరిష్కారం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 24 : తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అదనపు కలెక్టర్లను ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జాయింట్ కలెక్టర్ పదవి రద్దు చేసి కొత్త బాధ్యతలని అప్పగించింది. ఈ క్రమంలో అడవి భూసర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్

..:: మిగతా 2లో



'రీపోస్ట్' వివాదంలో ఉదయనిధి స్టాలిన్

తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ చిక్కులలో పడ్డారు. ఇన్‌స్టాగ్రామ్‌లో బిగ్‌బాస్ నటి గ్లామర్ ఫొటోలను రీపోస్ట్ చేశారు. అయితే, వెంటనే గుర్తించి వాటిని డిలీట్ చేసినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

11